10 ANNIVERSARY Celebration
www.tmedia.net.in
మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 47
పేజీలు : 3
బుధవారం
03.09.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook



# ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం






- కొత్త ఎమ్మెల్యేల ప్రోత్సాహంలో ముందు
- ఫ్లోరైడ్ పరిస్థితులు మార్చాలని భావించారు
- వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ లో సీఎం రేవంత్

**టీ మీడియా ,సెప్టెంబర్ 2,హైదరాబాద్ బ్యూరో** : వ్యవసాయం దండగ కాదు పండగ చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్? మాజీ సీఎం వైఎస్ఆర్ సంకల్పించారని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. హైదరాబాద్?లోని హోటల్ దసపల్లాలో వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం హాజరైయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కేవీపీ రామచంద్రరావు, రఘువీరారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్, డాక్టర్ సి.నాగేశ్వరరావు, సి.పద్మకు వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డును అందించారు.కొంతమంది మీకు కేవీపీ రామచంద్రరావును అవుతానని తనతో అంటారని, కానీ ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ ఉంటారని వాళ్లతో తాను చెప్తుంటానని సీఎం రేవంత్? తెలిపారు. జీవితాంతం ఒక మిత్రుడికి తోడుగా ఉండి అన్నీ చేసిపెట్టడం గొప్ప విషయమన్న సీఎం కేవీపీ కావడం అంత తేలికైన విషయం కాదన్నారు. ఎవరూ అలా ట్రై చేయొద్దని, కొంచెం పక్కకు జరిగితే ఆ సీట్లో కూర్చోవడానికే ప్రయత్నించేవాళ్లు ఎక్కువ ఉన్నారని చమత్కరించారు.రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తిని కొనసాగిస్తాం : ఇవాళ ఉచిత విద్యుత్‌ను ఎవరు ఇచ్చినా వైఎస్ఆర్‌నే గుర్తుకు తెచ్చుకుంటారని, భవిష్యత్‌లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేశారని రేవంత్? రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తిని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. రూపాయికి కిలో బియ్యం స్థానంలో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నామని, ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు.అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతులకు రుణమాఫీని అమలు చేశామని, రుణమాఫీ కింద 26 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు జమ చేశామని సీఎం రేవంత్ తెలిపారు. రసాయన ఎరువుల కొనుగోలు రూపంలో మన లక్షల కోట్ల సంపద విదేశాలకు వెళ్తోందని, మన సంపద విదేశాలకు వెళ్లొద్దు అంటే రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. సుభాష్ పాలేకర్ స్ఫూర్తిగా తీసుకుని రైతులు సేంద్రీయ ఎరువును అనుసరించాలని అన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల నిర్మించి రంగారెడ్డి జిల్లాకు నీరు ఇవ్వాలని వైఎస్ఆర్ సంకల్పించారని, గత ప్రభుత్వం ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రంగారెడ్డి జిల్లాలను నిర్వీర్యం చేసిందని ఆక్షేపించారు.తాగు, సాగునీరు ఇచ్చే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ : ఫ్లోరైడ్ వల్ల జీవించలేని పరిస్థితులు ఉన్న నల్గొండ జిల్లాను మార్చాలని వైఎస్ఆర్ భావించారని, తాగు, సాగునీరు ఇచ్చే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పక్కకు పెట్టిందని, పదేళ్లు పనులు ఆగిపోవడంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తనకు మిగిలి ఉన్న ఏకైక కోరిక అని వైఎస్ఆర్ అనేవారని, యువ, కొత్త ఎమ్మెల్యేలను ప్రోత్సహించడంలో వైఎస్ఆర్ ఎప్పుడూ ముందుండేవారని తెలిపారు. వైఎస్ఆర్ అసంపూర్తిగా వదిలివేసిన స్ఫూర్తిని తాము కొనసాగిస్తామని రేవంత్? రెడ్డి అన్నారు.

## ఉద్యోగులకు హెల్త్ కార్డులు..

- త్వరలో విధివిధానాలు ఖరారు
- డిప్యూటీ సీఎం భట్టి



**టీ మీడియా ,సెప్టెంబర్ 2,హైదరాబాద్ బ్యూరో :**
ఉద్యోగులకు హెల్త్ కార్డులు అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోకస్ పెట్టారు. ఉద్యోగుల హెల్త్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. దీనికి సంబంధించి త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. సచివాలయంలో రాష్ట్ర కాబినెట్ సబ్ కమిటీతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశమైంది.ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు నవీన్ మిట్టల్, సందీప్ కుమార్ సుల్తానియా, ఇతర అధికారులు సమావేవంలో పాల్గొన్నారు. ఈ నెల 8న ప్రధాన కార్యదర్శితో జేఏసీ అధికారుల కమిటీ సమావేశం కానుంది. హెల్త్ కార్డులపై విధివిధానాలు చర్చించి ఉత్తర్వులు జారీ చేస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు.పెండింగ్ బిల్లులను నెలకు 700-750 కోట్లు ఇచ్చి వాటిని క్లియర్చేస్తామన్నారు. నర్సింగ్ డైరెక్టరేట్ ని కూడా త్వరలో ఏరాటు చేస్తామన్నారు. విజిలెన్స్, ఏసీబీ కేసులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు, 2 సంవత్సరాలకు పైగా సస్పెన్షన్ లో ఉన్న వారికి క్రమంగా పోస్టింగ్స్ ఇస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.

## బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

**టీ మీడియా ,సెప్టెంబర్ 2,హైదరాబాద్:**



ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, సంతోష్ రావులపై తీవ్రమైన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ(మంగళవారం) బీఆర్ఎస్ పార్టీ ఆమెను సస్పెండ్ చేసింది. పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కవిత వ్యాఖ్యలపై సుధీర్ఘ చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కవితను సస్పెండ్ చేస్తూ.. పార్టీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు హైకమాండ్ ఆరోపించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పార్టీ నేతలతో మరోసారి భేటీ అయ్యారు. కవిత సస్పెన్షన్ తరువాత పార్టీ తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. అయితే ఈ సమావేశంలో కేటీఆర్, ప్రశాంత్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సంజయ్, మాజీ ఎంపీ వినోద్‌లు పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ భేటీ తరువాత బీఆర్ఎస్ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. భేటీ అనంతరం బీఆర్ఎస్ నేతలు కవిత సస్పెన్షన్‌పై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

### కమిషన్ నివేదిక ఆధారంగా...
## సీబీఐ దర్యాప్తు వద్దు

3లో..

### బీఆర్ఎస్ నుంచి
## కవిత సస్పెన్షన్
### పార్టీకి నష్టం కలిగిస్తోందని ప్రకటన

**టి మీడియా, సెప్టెంబర్ 2,హైదరాబాద్:**
భారత రాష్ట్ర సమితి సంచల నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి. రవీందర్‌రావు పేరిట ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్‌కి నష్టం కలిగించేలా ఉన్నాయని, అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని లేఖలో పేర్కొన్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం



మిగతా 3లో..

## నేను చనిపోయినా దీక్ష విరమించను
### మరాఠా రిజర్వేషన్ ఉద్యమనేత మనోజ్ పాటిల్

3లో..

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపండి

### 1800 ఎకరాలకు..
## భూసేకరణ

- సీఆర్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం
- అమరావతి నిర్మాణంలోనికీలక అంశాలకు ఆమోదం



**టీ మీడియా,సెప్టెంబర్ 2, అమరావతి బ్యూరో:**
సీఆర్డీఏ పరిధిలో పెండింగ్?లో ఉన్న 1800 ఎకరాలకు భూసేకరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 52వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం నిర్ణయించింది. రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్?కు ఆమోదం తెలిపారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 7 కీలక అంశాలకు ఆమోదం తెలిపారు. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.సీఆర్డీఏ పరిధిలో ఇంకా 1800 ఎకరాలు భూ సమీకరణ చేపట్టాల్సి ఉన్నందున రైతులు ముందుకు రాకుంటే భూ సేకరణ చేయాలని నిర్ణయించారు. ఈ 1800 ఎకరాలు పెండింగ్ ఉండటం వలన అనేక కీలక ప్రాజెక్టులు ముందుకు సాగేందుకు ఇబ్బందులు తలెత్తున్నాయని సమావేశం నిర్ణయించింది. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రైతులకు ఇప్పటికి భూ సమీకరణకు అవకాశం ఇస్తున్నామని, భూ సమీకరణకు సహకరిస్తేనే వారు లాభ పడతారని మంత్రి నారాయణ వెల్లడించారు. లేదంటే భూ సేకరణకు ప్రభుత్వం వెళుతుందని స్పష్టం చేశారు.స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు: గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు 7 దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్దంగా ఉన్నారని తెలిపారు.ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనుల టెండర్లకు సీఆర్డీఏ అథార్టీ ఆమోదం తెలిపింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్?పాత్?ల నిర్మాణంలో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. 7 ఏళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు సీఎంకి వివరించారు. రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్?లైన్స్?కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదం తెలిపింది.

### ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా:

రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. అలానే అధికారులు ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్? ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# డేంజర్ మార్క్ దాటిన యమునా నది

- **10కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్**

**టి మీడియా, సెప్టెంబర్ 2,ఢిల్లీ బ్యూరో:**

దేశ రాజధాని దిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకు యమునా నది ఉగ్రరూపం దాల్చుతోంది. నది ప్రవాహం గంటగంటకు పెరుగుతోంది. ఇప్పటికే డేంజర్? మార్క్?ను దాటి ప్రవహిస్తున్నందున రాజధానికి ముంపు బెడద పొంచి ఉందని అధికారులు తెలిపారు. యమునా నది గరిష్టస్థాయి 205.33 అడుగులు కాగా, ప్రస్తుతం దిల్లీ పాత రైల్వే వంతెన వద్ద 205.80 అడుగుల ఎత్తులో ప్రవహిస్తోంది. దీంతో పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.



**హైవేపై 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్? జామ్**

అధిక వర్షాల కారణంగా హరియాణాలోని గురుగ్రామ్?లో రోడ్లపై నీరు భారీగా ప్రవహిస్తోంది. దాదాపు 4 అడుగుల మేర ఎత్తులో నీరు ప్రవహించడంతో ట్రాఫిక్? అంతరాయం ఏర్పడింది. సోమవారం కురిసిన వర్షానికి దిల్లీ- జైపుర్? హైవే పై 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్? జామ్? ఏర్పడింది. దీంతో వందలాది వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. ట్రాఫిక్? క్లియర్? అయ్యేందుకు సుమారు 3 నుంచి 4 గంటల సమయం పట్టిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలకు పలు సూచనలు చేశారు. దీంతో ఉద్యోగులు తమ ఇంటి నుంచే విధులు నిర్వర్తించాలని, పాఠశాలలు ఆన్?లైన్? తరగతులు నిర్వహించాలని తెలిపారు. కొండప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు, ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న వరదతో దిల్లీలోని యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు జలదిగ్బంధంలో మునిగిపోయాయి. నది ఒడ్డున నివసించే ప్రజలను ఇళ్లను ఖాళీ చేయాలని అధికారులు పడవల ద్వారా ప్రకటనలు చేస్తున్నారు. హరియాణాలోని యమునానగర్?లోని హత్నికుండ్? బ్యారేజీ నుంచి లక్షా 76వేల క్యూసెక్కులు, వజీరాబాద్ బ్యారేజి నుంచి 69వేల 210 క్యూసెక్కులు, ఓఖ్లా బ్యారేజీ నుంచి 73వేల 619 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండటంతో యమునా నదిలో ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సాయంత్రానికల్లా యమునా ప్రవాహం 206అడుగులకు చేరుతుందని అంచనా వేశారు. ఇళ్లలోకి నీరు చేరుతుండడంతో నది తీర ప్రాంత ప్రజలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోపక్క చాలా చోట్ల రోడ్లు తెగిపోయి రవాణాకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. వరద పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని యమునా నది పై వంతెన నుంచి రాకపోకలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

## పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన డిఐజి

**టీ మీడియా , అక్టోబర్ 2, ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా పరిధిలోని ఆత్మకూర్ సర్కిల్ కార్యాలయాన్ని, మదనాపూర్ పోలీస్టేషన్ ను జోగులాంబ డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపీఎస్ తనిఖీ చేశారు. డిఐజి కి ముందుగా వనపర్తి డిఎస్పీ శ్రీ వెంకటేశ్వరరావు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం డిఐజి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీస్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్టేషన్లను పరిసరాలను సందర్శించి వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో డిఐజి మాట్లాడుతూ... అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు.పోలీస్టేషన్ల నందు 5%ూ% ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, ఆత్మకూర్ సిఐ శివకుమార్ ఆత్మకూరు ఎస్సై,నరేందర్, మదనాపూర్ ఎస్సై, శేఖర్ రెడ్డి పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వామనరావు దంపతుల హత్య..

- **కేసు నమోదుచేసిన సీబీఐ**

**టి మీడియా, సెప్టెంబర్ 2,హైదరాబాద్:**




పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన న్యాయవాదులు గట్టు వామన్‌రావు, నాగమణి దంపతుల హత్య కేసులో దర్యాప్తు బాధ్యతలను సీబీఐ చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 120బీ, 341, 302, 34 సెక్షన్ల కింద సీబీఐకేసునమోదుచేసింది. నిందితులుగా వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ పేర్లను చేర్చింది. 2021, ఫిబ్రవరి 17న పెద్దపల్లి సమీపంలో వామనరావు దంపతులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నమోదైన కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ వామన్‌రావు తండ్రి గట్టు కిషన్‌రావు సుప్రీం కోర్టులో పిషన్ దాఖలు చేశారు. గత నెల 12న పిటిషనర్‌కు అనుకూలంగా తీర్పు వెలువరించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసును సీబీఐకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీబీఐ కేసు నమోదుచేసింది.ఈ హత్య కేసులో కిషన్ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదయింది. అయితే ఈ కేసు దర్యాప్తును చేపట్టి తుది నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆగస్టు 12న ఆదేశించింది. దీంతో ఇప్పటికే రామగిరి పీఎస్‌లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను అదే సెక్షన్ల కింద మంథని మండలం గుంజపడుగుకు చెందిన వెల్ది వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్‌లపై రీరిజిస్టర్ చేసి విచారణ చేపడుతున్నాం' అని సీబీఐ పేర్కొంది. కేసు దర్యాప్తు అధికారిగా ఇన్స్‌పెక్టర్ విపిన్ గహలోత్ వ్యవహరించనున్నారు.

# వినాయకునికి వినతి పత్రం

- **ఇచ్చిన టిఆర్ఎస్ నాయకులు**

**టీ మీడియా, అక్టోబర్ 2, ఆత్మకూరు:**



కాళేశ్వరం పై కుట్రలు చేసి తెలంగాణ రాష్ట్రము తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పై నిందలు వేసి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బి.ఆర్.యెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అదేశాల మేరకు నేడు ఆత్మకూరు మండలంలో గాంధీ చౌక్ లో బి.ఆర్.యెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పరిపాలనలో రైతులకు యూరియా కష్టాలు లేకుండా చూసామని, ఇప్పుడేమో లైన్లో చెప్పులు పెట్టాలి అక్కడే పడుకోవాలి, ఎంతసేపు ఉన్న ఎకరాకు రెండు బస్తాలు యూరియా ఇస్తున్నారని, కాలేశ్వరం పై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, రెండు పిల్లర్లు కుంగితే రిపేరు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా, టిఆర్ఎస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో బి.ఆర్.యెస్ పార్టీ నాయకులు వీరేశలింగం లక్ష్మీకాంత్ రెడ్డి కోటేశ్వర్ కొత్త బోయ శేఖర్ రియాజ్ అనిల్ వేణు రెడ్డి షరీఫ్ కర్రే శీను కార్యకర్తలు, విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండప నిర్వాహకులతో సమావేశం

**టీ మీడియా,సెప్టెంబర్ 2,పెద్దపల్లి :**



పెద్దపల్లి పట్టణం,ఎంబీ గార్డెన్ నందు మంగళవారం,పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వినాయక మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించడమైనది. ఈసందర్భంగా వినాయక నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పెద్దపల్లి గౌరవ ఏసీపీ,జి. కృష్ణ,మండప నిర్వాహులకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సి ఐ,కే.ప్రవీణ్ కుమార్,పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ,జె.లక్ష్మణ్ రావు,నరేష్, పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య ప్రదాత డాక్టర్ వైఎస్సార్

**టీ మీడియా, సెప్టెంబరు 2, పెబ్బేరు:**



మంగళవారం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు ఆరోగ్యశ్రీ పథకం అమలుతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి పేదల పాలిట ఆరోగ్య ప్రదాతగా నిలిచారని కాంగ్రెస్ నాయకులు అన్నారు వైఎస్సార్ వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుభాష్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సీఎం దిష్టిబొమ్మ దహనంకి యత్నం

**టీ మీడియా, అక్టోబర్ 2, ఓదెల:**

గుంపుల గ్రామంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోత్కపల్లి పోలీసులు వచ్చి అడ్డుకోవడం జరిగింది. దిష్టిబొమ్మనూ గుంజుకొని తీసుకెళ్లారు అరగంటసేపు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధపు అసత్య ప్రచారాలు చేస్తూ కమిషన్ల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ ఉండడం జరుగుతుంది.కాళేశ్వరం కేసును సిబిఐ కి అప్పగించడానికి నిరసిస్తూ ఈ రోజు దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో నెలకొన్నటువంటి ప్రధాన సమస్య రైతాంగానికి యూరియా కొరత వెంటనే తీర్చాలని చెప్పి నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి,మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్,మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,ఆళ్ల రాజిరెడ్డి,మాజీసర్పంచులుచిరంజీవి, రాజుగౌడ్,శ్రీనివాస్,ఎల్లస్వామి, కొమురయ్య మాజీ ఎంపిటిసిలు జీల తిరుపతి, గట్టు శ్రీనివాస్, కిషన్ రెడ్డి నాయకులు సురేష్ గౌడ్,రాజు, శ్రీనివాస్,కుమార్, మధుసూదరెడ్డి,పర్శరాములు,రంజిత్, గడ్డం అజయ్, వినయ్,కుమారస్వామి,జీల రాజు,రాజ్ కుమార్, కిరణ్ తో పాటు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**టీ మీడియా, సెప్టెంబర్ 1, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 28వ వార్డు చర్చి గాగిలాపూర్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, ప్రజా నాయకుడు, ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే ప్రజాప్రతినిధి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ, సెల్వా రెడ్డి, సుధాకర్ రెడ్డి, థామస్ రెడ్డి, రాజారెడ్డి, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో గుంతలను పూడ్చి ...!

- **మానవత్వం చాటిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అనుచరుడు**

**టీ మీడియా, అక్టోబర్ 2, ముదిగొండ**



ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలోని 5వ వార్డులో రోడ్లు గుంతల మయం అవడంతో దానివలన ప్రజలు చిన్నపిల్లలు ఇబ్బందిని గమనించిన తక్షణమే రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ రఫీ మాజీ ఐదవ వార్డు నెంబర్. లక్ష్మీపురం లోని ఐదో వార్డులో సొంత ఖర్చులతో రోడ్లపై కంకర, డస్ట్‌తో గుంటలను పూడ్చడం జరిగింది. ఇట్టి పనిని చేసినందుకు గ్రామ ప్రజలు సయ్యద్ రఫీకి అభినందనలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఎస్కే పాషా, బ్రిటిష్ నరసింహారావు, తెల్ల గొర్ల రామారావు , ఎస్కే సలాం, వి.వెంకన్న, ఐదవ వార్డు ప్రజలు , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## తహసిల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**టీ మీడియా,సెప్టెంబర్ 2,పెద్దపల్లి బ్యూరో :**

భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్ధం చేసి పెట్టుకొవాలని, ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.భూ భారతి పోర్టల్ కింద భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని,అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ బషిరుద్దిన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గోన్నారు.

## అథ్లెటిక్స్‌లో విద్యార్థినికి సిల్వర్ మెడల్

**టి మీడియ,సెప్టెంబర్ 2,ధర్మారం:**




గత నెల ఆగస్టు 30వ తేదీ నుండి31వ, తేదీవరకుమహబూబ్నగర్జిల్లాలోని పాలమూరుయూనివర్సిటీలోజరిగిన 11వతెలంగాణ రాష్ట్రజూనియర్స్థాయి పోటీలల్లో, అండర్ 18హై జంపులో రెండవ స్థానం సాధించి సిల్వర్,మేడల్, సంపాదించిన, విద్యార్థిని, వనం అఖిల మండల కేంద్రంలో ని తెలంగాణ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసీ చదువుతుంది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈరవేణి రాజకుమార్ మంగళవారం విద్యార్థిని అఖిలను వ్యాయామ ఉపాధ్యాయులు బైకనీ కొమురయ్య మేకల సంజీవరావు,ఉపాధ్యాయులు విద్యార్థిని ని అభినందించారు.

## మండపం వద్ద తీర్థ ప్రసాదాలు, అన్నదానం

**టీ మీడియా,సెప్టెంబర్ 2,రామగుండం ప్రతినిధి**



శ్రీ విఘ్నేశ్వర మండపం వద్ద తీర్థ ప్రసాదాలు,అన్నదాన కార్యక్రమం పాల్గొన్న మాజీ జెడ్పిటిసి అయోధ్య సింగ్,రామగుండం పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర మండపం వద్ద మంగళవారం తీర్థ ప్రసాదం,అన్నదానం కార్యక్రమం,సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి అయోధ్య సింగ్,మాజీ కౌన్సిలర్ ఇసంపల్లి అంజల్,బల్వాన్ సింగ్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా శంబిపూర్ కృష్ణ

**టీ మీడియా, సెప్టెంబర్ 2,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని పలు వినాయకుని అన్నదాన నిమర్జన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టి సీనియర్ నేత శంబిపూర్ కృష్ణ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి " స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలొ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, సత్యనారాయణ, రాజారెడ్డి, వేణు, రఫీ, వివిధ కమిటీల సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కూలీలకు సమగ్ర చట్టం తేవాలి

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

**టీ మీడియా ,సెప్టెంబర్ 2, కొణిజర్ల :**

మండల కేంద్రంలో నీ సంక్రాంతి రామచంద్రయ్య భవన్లో మంగళవారం బొలమాల యోహాను అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండలం మహాసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా కేంద్రంలో 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ పెరిగిన కేవలం 69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు .గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు తగ్గి ఉపాధి కోసం ఎదురుచూస్తున్న కూలీలకు పని కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉపాధికి నిధులు తగ్గించడం వల్ల ఇతర పనులకు కారు చౌకగా కూలీలు శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. .వలసల నివారణ కోసం ఉన్న ఊర్లోనే ఉపాధి కోసం పనులు చేయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు .సమగ్ర కూలి చట్టం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో చట్టం చేయాలని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కూలీరేట్లను నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఖమ్మం జిల్లా నాయకుట్కలు త్తాళ్లపల్లి కృష్ణ సిఐటియి నాయకులు సిహెచ్ కుటుంబరావు అన్నారు అన్నారపు వెంకటేశ్వర్లు బోయినపల్లి శ్రీనివాసరావు కొచ్చర్ల కుమారి బోలమాల సరోజినీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుగా బలమాల యోహాను, చింతపల్లి ప్రసాదు సహాయ ఉపాధ్యక్షులుగా అన్నారపు వెంకటేశ్వర్లు , సహాయ కార్యదర్శిగా,కొచ్చెర్ల కుమారి కోశాధికారిగా బోయినపల్లి శ్రీనివాసరావు మరో 18 మందితో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం దానికి సమస్యలపై ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ ,భానోత్ హరిచంద్,కట్ట లాలయ్య,షేక్ అఫ్జల్, బుర్రి గోపయ్య , పెద్దమల్ల నాగయ్య, కంటిపూడి రత్న, కంటిపూడి రోతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం కార్యక్రమాలను పరిశీలన

- **సిఐ పి.సతీష్, కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్**

**టీ మీడియా,సెప్టెంబర్ 2,దుండిగల్ :**



నిమజ్జనం లో భాగంగా, కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, దుండిగల్ పోలీస్ స్టేషన్ సిఐ పి. సతీష్, నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను, భారీ కేట్లు క్రేన్లు, పార్కింగ్,ఇతర సౌకర్యాలను పరిశీలించినారు, దొమ్మర పోచంపల్లి లోని కుడికుంట చెరువును, బరంపేట లోని పెద్ద చెరువు, మల్లంపేటలోని కత్వ చెరువు, దుండిగల్ లోని పెద్ద చెరువు, గాగిలాపూర్ లోని కోతినారు చెరువు , శంభుపూర్ లోని సాకిన్ చెరువు వద్ద ఉన్న ఏర్పాట్లను పర్యవేక్షించినారు, ఈ

# డిమాండ్లకు మహా సర్కార్ ఆమోదం

- నిరాహార దీక్ష విరమించిన ఉద్యమ నేత
- నిరసనల తర్వాత మరాఠాలకు విజయం

**టి మీడియా, సెప్టెంబర్ 2,ముంబయి :**
ఐదు రోజుల నిరాహార దీక్ష తర్వాత మరాఠా కోటా ఉద్యమానికి విజయం వరించిందని మనోజ్ జరాంగే పాటిల్ ప్రకటించారు. అనంతరం నిరాహార దీక్షను ముగించిన ఆయన, మరాఠాలు గెలిచారని ఆనందం వ్యక్తంచేశారు. మరాఠాలు, కున్బీలు ఒకే కమ్యూనిటీకి చెందినవారని గుర్తిస్తూ జీఆర్? జారీ చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వానికి 2 నెలల సమయం ఇస్తున్నట్లు తెలిపారు.మరాఠా కోటా కోసం జరిగిన ఆందోళనల్లో తమవారిని కోల్పోయిన బాధిత కుటుంబాలకు వారంలోగా పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని జరాంగే చెప్పారు. మరాఠా ఉద్యమకారులపై పెట్టిన కేసులన్నిటినీ ఉపసంహరించుకుంటామని ప్రభుత్వం తరఫున చర్చలకు వచ్చిన మంత్రుల బృందం హామీ ఇచ్చిందని వెల్లడించారు.మరోవైపు ఆజాద్ మైదాన్?ను ఖాళీ చేసేందుకు జరాంగేకు బాంబే హైకోర్టు రేపు ఉదయం వరకు సమయం ఇచ్చింది. రేపటిలోగా ఆజాద్ మైదాన్ ను ఖాళీ చేయించకపోతే, చట్టం గౌరవాన్ని కాపాడేందుకు ఎంత దూరమైనా వెళ్లాల్సి వస్తుందని పేర్కొంది. ఇందుకోసం కోర్టే ఉత్తర్వులు జారీ చేస్తుందని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జరాంగే వద్దకు మహారాష్ట్ర మంత్రుల బృందం వెళ్లి చర్చలు జరిపింది. చాలా వరకు డిమాండ్లను అంగీకరించింది. దీనితో మరాఠా వర్గానికి 10 శాతం కోటా కావాలని? చేస్తున్న నిరాహార దీక్షను జారంగే విరమించారు. ఈ విజయంతో ఆయన మద్దతుదారులు సంబరాలు చేసుకున్నారు.

**హైదరాబాద్ గెజిట్? అమలుకు సర్కార్ ఆమోదం**
మహారాష్ట్ర మంత్రి రాధాకృష్ణ విఖే పాటిల్ నేతృత్వంలోని సబ్ కమిటీ మంగళవారం, మరాఠా కోటా ఉద్యమం చేస్తున్న మనోజ్ జరాంగేను కలిసింది. 'హైదరాబాద్ గెజిట్' అమలుకు సర్కార్? ఆమోదం



తెలిపినట్లు వెల్లడించింది. మరాఠా నిరసనకారులపై గతంలో దాఖలు చేసిన కేసులను ఈ సెప్టెంబర్ చివరికల్లా ఉపసంహరించుకుంటామని పేర్కొంది. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తామని స్పష్టం చేసింది. విద్యార్హతల మేరకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కూడా నిర్ణయించినట్లు చెప్పింది. అయితే కున్బీలు, మరాఠాలు ఒకే వర్గమని ఉత్తర్వులు జారీ చేసేందుకు కనీసం రెండు నెలల సమయం పడుతుందని మంత్రి రాధాకృష్ణ విఖే పాటిల్ చెప్పారు.

### ఇంతకీ 'హైదరాబాద్ గెజిట్' అంటే ఏమిటి?

1918లో నాటి నిజాం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వునే 'హైదరాబాద్ గెజిట్' అంటారు. అప్పట్లో హైదరాబాద్ రాష్ట్రంలో మరాఠా సామాజిక వర్గం ఎక్కువగా ఉండేది. అయినప్పటికీ ఉద్యోగాలు, పాలనలో వారిని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. దీనితో ఈ సమస్యను పరిష్కరించేందుకు నాటి నిజాం ప్రభుత్వం మరాఠా వర్గాన్ని 'హిందూ మరాఠాలు'గా గుర్తించింది. తద్వారా మరాఠాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించింది. దీన్ని తన అధికారిక గెజిట్‌లోనూ పేర్కొంది. ఇదే 'హైదరాబాద్ గెజిట్'గా ప్రాచుర్యం పొందింది.మరాఠాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాటం చేస్తున్న ఉద్యమకారులు, తమ వర్గం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉందని అంటున్నారు. ఇదే విషయం అధికారిక రికార్డుల్లోనూ పొందుపరిచారని వాదిస్తున్నారు. ఆ చారిత్రక వాస్తవాల ఆధారంగా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మహారాష్ట్ర జనాభాలో మరాఠాలు 28 శాతంగా ఉన్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం గతంలో పేర్కొంది. వీరికి ఓబీసీ కోటాలో రిజర్వేషన్లు కల్పించడంపై చట్టపరంగా ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని తాజాగా పేర్కొంది.

---

### కాళేశ్వరంపై...
# సీబీఐ విచారణ జరపండి

## కేంద్ర హోంశాఖకు రాష్ట్రప్రభుత్వం లేఖ

**టి మీడియా, సెప్టెంబర్ 2, హైదరాబాద్ బ్యూరో :**
కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయాలంటూ కేంద్ర హోంశాఖను రాష్ట్రప్రభుత్వం కోరింది. ఈ మేరకు రాష్ట్ర హోంశాఖ అధికారులు కేంద్రానికి లేఖ రాశారు. జస్టిస్ ఘోష్ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని లేఖలో ప్రభుత్వం కోరింది. రాష్ట్రంలో సీబీఐ విచారణకు ఎలాంటి అడ్డంకులు లేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. కాళేశ్వరం బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల అంశాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ– సీబీఐకి అప్పగించే ప్రక్రియ వేగం అందుకుంది. అందుకు సంబంధించిన లేఖను కేంద్ర హోం మంత్రిత్వ శాఖకి ప్రభుత్వం పంపినట్లు తెలిసింది.



**కేంద్రానికి లేఖ**
నీటిపారుదల శాఖ అధికారులు, మంత్రి అనుమతి తర్వాత ముఖ్యమంత్రి ఆమోదం తీసుకొని రాష్ట్ర హోం శాఖ నుంచి కేంద్ర హోం శాఖకు లేఖను పంపినట్లు సమాచారం. శాసనసభ నిర్ణయాన్ని అమలు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా లేఖను కేంద్ర హోం శాఖకు పంపి సీబీఐ విచారణ నిర్ణయాన్ని తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

### కేంద్ర హోంశాఖ అంగీకరిస్తే
సీబీఐ విచారణకు కేంద్ర హోంశాఖ అంగీకరిస్తే కాళేశ్వరం బ్యారేజీలపై మళ్లీ దర్యాప్తు ప్రారంభంకానుంది. మేడిగడ్డ బ్యారేజీలో చేసిన పనికి చెల్లించిన బిల్లులు అంతిమంగా ఎవరికి, ఎంత చేరిందన్న అంశంపై మరింత లోతుగా దర్యాప్తు చేయించాలని జస్టిస్ ఘోష్ కమిషన్ సిఫార్సు చేసింది. కాళేశ్వరం ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పైనా దర్యాప్తునకు సూచించింది. మేడిగడ్డ బ్యారేజి 7 బ్లాక్‌ను తిరిగి నిర్మించడం, బ్యారేజి మరమ్మతులకయ్యే ఖర్చును నిర్మాణ సంస్థే భరించాలని కమిషన్ సూచించింది.అన్నారం, సుందిళ్ల విషయంలోనూ నిర్మాణ సంస్థలకు ఇదే సిఫార్సు చేసింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్?పై చర్య తీసుకొనే స్వేచ్ఛ ప్రభుత్వానికి ఉందని నివేదికలో కమిషన్ పేర్కొంది. మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్ తీరుని కమిషన్ తప్పుపట్టింది. ఐఏఎస్? అధికారులు, ఇంజినీర్లపైనా చర్యలకు కమిషన్ సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో సీబీఐ రంగంలోకి దిగితే పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన ఇంజినీర్లలో మొదలైంది.రాష్ట్రంలో విచారణ చేసేందుకు సీబీఐకి అడ్డంకు లేమీ లేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పలు కేసుల విచారణకు అనుమతివ్వాలని దస్త్రాలు వస్తే వెంటనే సంతకం చేసి ఆమోదం తెలిపానని తెలిపారు. ఇది నిరంతరం జరిగే సాధారణ ప్రక్రియ అన్న ఆయన ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విచారణ చేయాలని సీబీఐని కోరుతూ రాష్ట్ర శాసనసభ నిర్ణయించినందున అవరోధం ఏం ఉండదని పేర్కొన్నారు.

### కోర్టు ఆదేశం ఉంటేనే విచారణ
రాష్ట్రంలో సీబీఐ నేరుగా విచారణలు చేపట్టకూడదని గతంలో భారాస ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది కదా అని సీఎంని ప్రశ్నించగా 'సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా, ఏ కేసులోనైనా సీబీఐ విచారణ చేయాలంటే కోర్టు ఆదేశం లేదంటే సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తే సరిపోతుందని చెప్పారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ఎగవేసిన వారిపై సీబీఐ నేరుగా విచారణ చేస్తుంది. వాటికి ముఖ్యమంత్రిగా తరచూ ఆమోదం తెలుపుతున్నట్లు గుర్తుచేశారు. ఇప్పుడు కాళేశ్వరంపైనా సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది.

---

### నేను చనిపోయినా..
# దీక్ష విరమించను

- మరాఠా రిజర్వేషన్ ఉద్యమనేత మనోజ్ పాటిల్
- 5వ రోజుకు చేరుకున్న నిరాహార దీక్ష



**టి మీడియా, సెప్టెంబర్ 2,ముంబయి :**
మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ నిరాహార దీక్ష చేపట్టిన మనోజ్? జరంగే పాటిల్? మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. తను చనిపోయినా సరే నిరాహార దీక్ష చేస్తున్న ఆజాద్? మైదానాన్ని వదిలి వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. ముంబయి పోలీసులు నిరాహార దీక్ష కొనసాగించడానికి అనుమతి నిరాకరించిన నేపథ్యంలో మనోజ్? ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇకపై నిరసనకారులు ముంబయిలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై మనోజ్ మండిపడ్డారు. 'మరాఠా రిజర్వేషన్లకు మద్దతుగా ఎగిసిపడతున్న ప్రజా నిరసనలను మీరు తట్టుకోలేరు' అంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?కు గట్టి హెచ్చరిక చేశారు.

### స్తంభించిన జన జీవనం
మరాఠాలకు రిజర్వేషన్లు కోరుతూ మనోజ్? జరంగే పాటిల్ చేపట్టిన నిరాహార దీక్ష వల్ల ముంబయి జనజీవనం స్తంభించింది. ముఖ్యంగా ఆజాద్ మైదాన్ వెలుపల నిరసనకారుల వాహనాలు ఉండడంతో ట్రాఫిక్ జామ్ అయిపోయి, సామాన్య ప్రజానీకానికి తీవ్రమైన ఇబ్బంది ఏర్పడింది. ఈ నేపథ్యంలో బొంబాయి హై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మనోజ్? పాటిల్ నిర్దేశిత నిబంధనలు, షరతులు ఉల్లంఘింటారని, అందువల్ల దీక్షకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. లేకుంటే కోర్టు ధిక్కరణ కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనితో ముంబయి పోలీసులు ఆజాద్? మైదాన్? ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని నిరసనకారులను కోరారు. ఈ నేపథ్యంలో మనోజ్ కుమార్? కీలక వ్యాఖ్యలు చేశారు.


### న్యాయం జరుగుతుందని నమ్ముతున్నా
డిమాండ్లు నెరవేరే వరకు ముంబయి నుంచి వెళ్లేదే లేదు!
మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలనే తమ డిమాండ్ నెరవేరే వరకు నిరసనకారులు ముంబయి విడిచి వెళ్లరని మనోజ్ పాటిల్? స్పష్టం చేశారు. "హైదరాబాద్ గెజిట్? అమలు చేయకపోతే మేము ముంబయిని వదిలి వెళ్లం. మేము శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్నాం. కోర్టు ఆదేశాలు వచ్చిన వెంటనే, కేవలం నాలుగైదు గంటల్లోనే మావాళ్లు రోడ్లపై ఉన్న వాహనాలను, కారు షెడ్లలోకి, మైదానాల్లోకి మళ్లించారు. న్యాయదేవత బలం మావైపు ఉంది" అని ఆయన అన్నారు.

### ఎందుకీ నిరసన
మరాఠాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మనోజ్? పాండే గత కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తూ ఉన్నారు. అయితే ఓబీసీ కోటాలో వీరిని చేర్చితే, మిగతా వర్గాలు నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ఈ రిజర్వేషన్లు కల్పించేందుకు దేవేంద్ర ఫడణవీస్? సర్కార్? మీనమేషాలు లెక్కిస్తోంది. దీనితో మనోజ్? జరంగే పాండే ఆజాద్? మైదాన్?లో నిరాహార దీక్షకు కూర్చుకున్నారు. దీనితో ఆయన అనుచరులు భారీగా అక్కడకు చేరుకున్నారు. దీనితో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీనితో నిరాహార దీక్షకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తూ బొంబాయి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి నిరసనకారులు ముంబయిలోని అన్ని వీధులను ఖాళీ చేయాలని ఆదేశించింది. దీనితో పోలీసులు, అధికారులు పాటిల్ కోర్? కమిటీని ఆజాద్? మైదాన్?ను ఖాళీ చేయాలని కోరారు. కానీ ఇందుకు మనోజ్ తాజాగా? నిరాకరించారు.

### వైద్యసాయం
నిరాహార దీక్ష చేపట్టిన మనోజ్ పాటిల్ ప్రభుత్వం? తమ డిమాండ్లను నెరవేర్చే వరకు పచ్చి మంచి నీళ్లు కూడా తాగనని స్పష్టం చేశారు. ఆయనకు ప్రజల నుంచి భారీగా మద్దతు లభిస్తోంది. దీంతో దేవేంద్ర ఫడణవీస్ నేతృత్వంలోని మహాయుతి? ప్రభుత్వంపై బాగా ఒత్తిడి పెరిగింది. మరోవైపు హైకోర్టు కూడా మనోజ్?కు తగిన వైద్య, చికిత్సలు అందించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర సర్కార్? రాధాకృష్ణ విఖే పాటిల్ నేతృత్వంలో 10 మంది సభ్యుల మంత్రివర్గ కమిటీని ఏర్పాటు చేసింది.మరోవైపు మహారాష్ట్రలో ప్రతిపక్ష మహా వికాస్? అఘాడి (ఎంవీఏ) మరాఠా రిజర్వేషన్? ఉద్యమ నేత మనోజ్? చేపట్టిన ఆందోళనకు సంఘీభావం తెలిపింది. దీనిపై బీజేపీ నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వం మండిపడింది. మహా వికాస్ అఘాడీ నేతలు రిజర్వేషన్? అంశంపై రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించింది.

---

### బీఆర్ఎస్ నుంచి
# కవిత సస్పెన్షన్


BRS Party
@BRSparty
పార్టీ MLC శ్రీమతి కె. కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నది.

పార్టీ అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు శ్రీమతి కె. కవితను తక్షణం పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

భారత రాష్ట్ర సమితి
BHARAT RASHTRA SAMITHI
Office : Telangana Bhavan, Road No : 10, Banjara Hills, Hyderabad 500 034.

Date: 02.09.2025

పార్టీ MLC శ్రీమతి కే. కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు , కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బి.ఆర్.ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది.

పార్టీ అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు శ్రీమతి కె. కవిత ను తక్షణం పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

సోమ భరత్ కుమార్
ప్రధాన కార్యదర్శి
పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు

టి. రవిందర్ రావు
ప్రధాన కార్యదర్శి

Post your reply

తీసుకున్నారని తెలిపారు.

### కూతురిపై కేసీఆర్ వేటు కి కారణాలు
తనకు ప్రాణసమానమైన కూతురిపై కేసీఆర్ ఇంతటి కఠిన నిర్ణయం తీసుకోవడం వెనక చాలాకారణాలే కనిపిస్తున్నాయి. పార్టీ సైతం.. ఆ దిశగా నిర్ణయం తీసుకోవడానికి చాలా రీజన్సే కనిపిస్తున్నాయి. ఇన్నాళ్లూ కేసీఆర్ కూతురనో పార్టీ ఆడకూతురనో.. ఆమె కామెంట్స్‌పై అధినేత సహా, పార్టీనేతలు సైతం పెద్దగా రియాక్ట్ కాలేదు. కానీ, ఇప్పుడు ఏకంగా కేటీఆర్, హరీష్, సంతోష్‌లాంటి పార్టీ అగ్రనాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం.. పార్టీని ఇరుకున పెట్టేలా మాట్లాడటం అధినేతకు కోపం తెప్పించినట్టు తెలుస్తోంది. అంతేకాదు, కాళేశ్వరం విషయంలోనూ ఆమె టంగ్ స్లిప్పవడం.. పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టింది. అంతా హరీష్‌రావు, సంతోష్‌రావులే చేశారనీ.. వారివల్లే కేసీఆర్‌కు అవినీతి మరకలు అంటుకున్నాయనీ తీవ్ర వ్యాఖ్యలు చేసిన కవిత పరోక్షంగా కాళేశ్వరంలో ఏదో తప్పు జరిగిందన్నట్టుగా మాట్లాడారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అది ప్రత్యర్థులకు అస్త్రం అందేలా చేసిందని పార్టీ భావిస్తోంది.ఒక్క కేసీఆర్ తప్ప. ఒకే ఒక్క కేసీఆర్ తప్పఇదీ, కొన్నాళ్లుగా బీఆర్ఎస్ రాజకీయాల్లో వినిపిస్తున్న కవితాగానం. కేసీఆర్ దేవుడే ఆయన చుట్టూ దెయ్యాలున్నాయంటూ ఆమె చేసిన వ్యాఖ్యలతో మొదలైన కలకలం ఇక్కడి దాకా లాక్కొచ్చింది. కేసీఆర్ ఒక్కరిని మినహాయించి.. బీఆర్ఎస్‌లో మిగితా నేతలందరినీ ఆమె టార్గెట్ చేస్తున్న తీరు గులాబీసేనను ఇరకాటంలో పడేసిందనే చెప్పాలి. అందుకే అధిష్ఠానం కఠిన నిర్ణయం తీసుకోక తప్పలేదని తెలుస్తోంది.తెలంగాణ జాగృతిని స్థాపించి ఉద్యమ పార్టీతోనే కొన్నేళ్లుగా ప్రయాణం కొనసాగించిన కవిత ఒకసారి నిజామబాద్ ఎంపీగా విజయం సాధించారు. ఆ తర్వాత పార్టీ ఎమ్మెల్సీగానూ అవకాశం ఇచ్చింది పార్టీ. పార్టీలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌ల తర్వాత ఆస్థాయి నాయకురాలిగా కవితకు పేరుండేది. కానీ ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టయ్యాక, పరిస్థితి మారింది. ఈ కేసులో ఆర్నెళ్లకుపైగా జైల్లో ఉన్న కవిత.. బెయిల్‌పై విడుదలయ్యాక అంతే స్పీడుతో రాజకీయంగా దూసుకొచ్చారు. అయితే, ఆ స్పీడు కాస్తా.. సొంత పార్టీని ఇబ్బంది పెట్టేలా చేసింది.
ఏప్రిల్‌లో ఘనంగా బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు జరుపుకోగా పార్టీ తీరును తప్పుబడుతూ కేసీఆర్‌కు ఆమె రాసిన లేఖ మే 20న బహిర్గతం కావడం సంచలనం సృష్టించింది. ఆ సమయంలో అమెరికా పర్యటనలో ఉన్న కవిత తిరిగొచ్చాక పెద్ద బాంబే పేల్చారు. అది రాసింది తానేననీ అయితే అది ఎలా బయటకు వచ్చిందో తేలాలంటూ పెద్ద బాంబే పేల్చారు. కేసీఆర్ దేవుడే కానీ%ొ% ఆయన చుట్టూతా కొన్ని దయ్యాలున్నాయంటూ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంపై కేసీఆర్‌కు నోటీసులిస్తే%ొ% పార్టీ ఏం చేస్తోందంటూ.. నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు కవిత. అంతేకాదు, కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందర హాజరయ్యేందుకు ముందు, సరిగ్గా ఒక్కరోజు ముందు%ొ%. గన్‌పార్క్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ధర్నా కూడా చేశారు. తనపై కొందరు పార్టీలో కుట్రలు చేస్తున్నారంటూ%ొ% కవిత చేసిన వ్యాఖ్యలూ సంచలనమయ్యాయి. కర్మకు తగ్గ ఫలితం అనుభవిస్తారంటూ.. అప్పట్లో ఆమె చేసిన హెచ్చరిక సంచలనం రేపింది.పార్టీతో సంబంధం లేకుండా కార్యక్రమాలు కూడా చర్చనీయాంశమయ్యాయి. జాగృతికోసం ప్రత్యేకంగా ఆఫీసును ప్రారంభించిన ఆమె%ొ% ఇక బీఆర్ఎస్‌తో సంబంధం లేదన్నట్టుగానే ప్రోగ్రామ్స్ తీసుకున్నారు. బీసీల రిజర్వేషన్లయినా, ఇతర అంశాలైనా.. ఆమె సొంత ఎజెండాతో ముందుకు వెళ్లారు. అందుకే, ఇటీవల ఆమెను సింగరేణి పార్టీ అనుబంధం సంఘం బాధ్యతలనుంచి కూడా తప్పించారు. ఇలా వరుస పరిణామాల తర్వాత%ొ% ఆమె వ్యవహారశైలి మితిమీరినట్టుగా భావించిన గులాబీ బాస్%ొ% కూతురిపై బహిష్కరణ వేటు వేశారు.

---

### కమిషన్ నివేదిక ఆధారంగా...
# సీబీఐ దర్యాప్తు వద్దు

- హైకోర్టు ఉత్తర్వులు
- కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై హైకోర్టులో విచారణ




**టి మీడియా, సెప్టెంబర్ 2,హైదరాబాద్:**
కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ చేపట్టింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఏజీ వివరించారు. సీబీఐ విచారణకు ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధం లేదని అడ్వకేట్ జనరల్ తెలిపారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని ఏజీ కోర్టుకు వివరించారు. వాదనలు విన్న హైకోర్టు విచారణను అక్టోబర్? 7వ తేదీకి వాయిదా వేసింది.ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు సిపారసు : ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు సిఫారసు, సీబీఐ విచారణ కోరుతూ కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ఆనకట్టలపై విచారణ సీబీఐతో జరిపించాలని లేఖలో పేర్కొంది. కాళేశ్వరం నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్ఏ గుర్తించిందని రాష్ట్ర ప్రభుత్వం లేఖలో పేర్కొంది. ప్రణాళిక డిజైన్? నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని తెలిపింది. జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిటీ కూడా లోపాలను గుర్తించిందన్నారు. ఎన్?డీఎస్?ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని తెలిపారు. 2022లో అప్పటి ప్రభుత్వం రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా ఇచ్చిన ఆదేశాలను సడలిస్తూ, ఇప్పటి ప్రభుత్వం జీవో విడుదల చేసిందని పేర్కొన్నారు. సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని వెల్లడించారు. నిర్మాణ లోపాల వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని చెప్పారు. కాళేశ్వర నష్టంపై సీబీఐ విచారణే సరైనదని అసెంబ్లీ అభిప్రాయ పడిందని అడ్వకేట్ జనరల్ న్యాయస్థానానికి తెలిపారు.రాష్ట్రంలో సీబీఐకి ప్రవేశంపై ఉన్న అడ్డంకిని తొలగిస్తూ జీవో జారీ : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు కోసం ప్రభుత్వం ప్రక్రియను వేగవంతం చేసింది. రాష్ట్రంలో సీబీఐకి ప్రవేశంపై ఉన్న అడ్డంకిని తొలగిస్తూ జీవో జారీ చేసింది. తెలంగాణలో సీబీఐకి ప్రవేశం నిషేధిస్తూ 2022లో గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆంక్షల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు హోంశాఖ జీవో ఇచ్చింది. కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణకు సహకరిస్తామని జీవోలో వెల్లడించింది. ఎన్‌డీఎస్ఏ, పీసీ ఘోష్ నివేదికలను జీవోలో ప్రభుత్వం ప్రస్తావించింది. పీసీ ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని జీవోలో పేర్కొంది. ప్రాజెక్టులో కేంద్ర సంస్థల ప్రమేయం దృష్ట్యా సీబీఐకి ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.